## పాఠము- 27

# జాదు చేయబడిన వ్యక్తికి వైద్యము చేయుట

హజరత్ జాబిర్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను నషరహ్ (జాదుని జాదు ద్వారా తొలగించుట) గురించి ప్రశ్నించగా, ఆయన "అది షైతాను అమలు (పనులు) అని తెలిపిరి." *(అహ్మద్, అబూదావూద్ ఉత్తమ సనద్‌తో పొందుపరచెను).*

ఇమాం అబూదావూద్ (రహ్మతుల్లా అలై) ఈ విధముగా తెలిపిరి: ఇమాం అహ్మద్ (రహమతుల్లా అలై)ను నషరహ్ గురించి ప్రశ్నించగా ఆయన ఈ విధముగా తెలిపెను: "హజరత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (రజి అల్లాహు అన్హు) ఈ పనులన్నీ చెడ్డ పనులని అయిష్టత చూపేవారు."

ఇమాం ఇబ్నె ఖయ్యిం (రహమతుల్లా అలై) ఈ విధముగా విశదీకరించిరి: "చేతబడితో నిరోధించుట. ఇది షైతాన్ కార్యము, నిషేధించబడినది. ఈ విషయంలో జాదును తొలగించువాడు, జాదు చేయబడినవాడు ఇద్దరూ షైతాన్‌కి ఇష్టమైన పనులు చేయుదురు. షైతాన్ సంతోషించే పనులు చేయుట ద్వారా షైతాన్ తన ప్రభావమును తొలగించును. దీనిలో 2 విధానములు కలవు.

1. జాదును దాని ద్వారానే తొలగించుట. ఇది షైతాను పని.
2. బహుదైవారాధనకు తావులేని ఖుర్ఆన్ వాక్యములు అల్లాహ్‌తో, దుఆ చేస్తూ జాదు యొక్క వైద్యము చేయవచ్చును.

## దీనిలో 2 ప్రకరణములు కలవు

1. జాదు వైద్యము జాదు ద్వారా చేయుట నిషిద్ధము.
2. ఖుర్ఆన్ ద్వారా జాదు వైద్యము చేయుట సరియైనది.